www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఆదివారం 16, నవంబర్ 2025 | వెల: రూ.4/- | సంపుటి: 01 | సంచిక: 40 | పేజీలు: 04

Published From: Hyderabad | Editor: Mankali Tharun

## కేంద్ర మాజీ మంత్రిని సస్పెండ్ చేసిన బీజేపీ

- ఎన్నికల సమయంలో పలువురు ఎన్డీయే నేతల అవినీతి, ఫ్యాక్షనిజంపైన ఆరోపణలు
- శాంతిభద్రతల నిర్వహణపై ఎన్నికల కమిషన్‌ను బహిరంగంగానే తప్పుపట్టారు..
- మొకామాలో జరిగిన హింసాకాండపై ప్రభుత్వ యంత్రాంగం, ఎన్నికల కమిషన్‌పై విమర్శలు గుప్పించారు

3



# కేసీఆర్‌తో కెటిఆర్ భేటీ

- నాలుగున్నర గంటల పాటు సుదీర్ఘ సమాలోచనలు
- జూబ్లీహిల్స్ వైఫల్యంపై చర్చ
- కవిత వ్యాఖ్యలతో జరుగుతున్న నష్టంపైనా..

గజ్వేల్/హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫాంహౌజ్‌లో శనివారం సాయంత్రం భేటీ అయిన కేటీఆర్.. పలు అంశాలపై కేసీఆర్‌తో చర్చించినట్లు తెలిసింది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమికి కారణాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల కష్టాన్ని, అధికార కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాన్ని వివరించినట్లు సమాచారం. అలాగే, కవిత ఇటీవల పార్టీ నాయకులపై చేస్తున్న కామెంట్లపై సైతం చర్చించినట్లు తెలిసింది. ఆమె వ్యాఖ్యలతో పార్టీకి జరుగుతున్న నష్టంపై చర్చ సాగినట్లు సమాచారం. త్వరలోనే పార్టీకి పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. దాదాపు నాలుగున్నర గంటలపాటు కేసీఆర్, కేటీఆర్ భేటీ సాగినట్లు తెలిసింది. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపైనా ఆలోచన చేసినట్లు తెలిసింది.



## తెంగాణ హైకోర్టు

# వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:


తెంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీ డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసుసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఖాతా సష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్ పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటి ఒక స్నేహితుడు రూ.20 వేపంపి మోసపోయారన్నారు. డబ్బు పంప్నా మెసేజ్ ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకు, మెసేజ్?, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్ పంపిస్తున్నారు. ఇప్పటి ఒక స్నేహితుడు రూ.20 వేపంపి మోసపోయారు. డబ్బు పంపాలని మెసేజ్ ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకు, మెసేజ్, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.



## ఇదే స్ఫూర్తితో


# ముందుకెళ్లండి

- స్థానిక సంస్థల్లోనూ విజయబావుటా ఎగరవేయండి
- జీహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి
- జూబ్లీహిల్స్‌లో ఘన విజయంపై రేవంత్, మహేశ్,భట్టి, నవీన్ యాదవ్‌లకు ఖర్గే, రాహుల్ అభినందనలు
- జూబ్లీహిల్స్ తీర్పు మా రెండేళ్ల పాలనకు రెఫరెండం
- డిపాజిట్ రాని కిషన్‌రెడ్డి దీనిపై మాట్లాడటం హాస్యాస్పదం
- నేను మంత్రివర్గంలోకి వెళుతున్నాననే వార్తల్లో వాస్తవం లేదు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- కేటీఆర్ వ్యాఖ్యలు అవాస్తవం..
- నేనెవరిపైనా దాడి చేయలేదు: నవీన్‌యాదవ్



న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయంపై ఆ పార్టీ అధిష్ఠానం హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర పార్టీ నేతల పనితీరును అభినందించింది. శనివారం ఢిల్లీలోని సోనియాగాంధీ నివాసంలో అగ్రనేత రాహుల్ గాంధీని సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ తాజా ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ కలిశారు. నవీన్‌యాదవ్‌ను రాహుల్‌కు రేవంత్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ విజయం సాధించడం శుభ పరిణామం, అభినందనీయమని రాహుల్ పేర్కొన్నారు. "గుడ్.. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లండి. స్థానిక సంస్థల్లోనూ విజయబావుటా ఎగురవేయండి. జీహెచ్ఎంసీ ఎన్నికలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి. అన్ని మున్సిపాలిటీల్లో విజయానికి ప్రణాళికలు సిద్ధం చేయండి" అని సూచించారు. రేవంత్, మహేశ్, భట్టి, నవీన్ ఒకే కారులో పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లి కలిశారు. మిగతా 2లో..



# పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

- ప్రాణాలు కోల్పోయిన తొమ్మిది మంది
- 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులకు తీవ్ర గాయాలు
- పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసం
- స్పందించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ..!
- ఎలాంటి ఊహాగానాలను నమ్మకూడదు
- ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించిందని ప్రకటన

3

## ఐ బొమ్మ నిర్వాహకుడు

# ఇమ్మడి రవి అరెస్ట్

- ఫ్రాన్స్ నుంచి వచ్చిన వెబ్‌సైట్ అడ్మిన్
- కూకట్‌పల్లిలో అరెస్టు చేసిన పోలీసులు
- అతడి ఖాతాలోని రూ.3 కోట్లు ఫ్రీజ్
- పైరసీకి హైఎండ్ టెక్నాలజీ వినియోగం
- ఇందుకు హ్యాకర్లకు లక్షల్లో చెల్లింపులు
- తమను అడ్డుకోలేరంటూ పోస్టులు
- పెట్టిన రోజుల వ్యవధిలోనే అదుపులోకి



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

కొత్త సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను నిమిషాల వ్యవధిలో పైరసీ చేసి తమ సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్న 'ఐ బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవిని సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనకు సంబంధించి మూడు బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్లను ఫ్రీజ్ చేశారు. కొత్త సినిమాలను థియేటర్లలో ప్రదర్శించే సమయంలోనే రికార్డ్ చేసి, వాటిని 'ఐ బొమ్మ' వెబ్‌సైట్‌లో పెడుతున్నారని, పైరసీ కారణంగా 2023లో భారత సినీ పరిశ్రమకు రూ.22,400 కోట్లు నష్టం వాటిల్లగా.. ఒక్క తెలుగు సినీ పరిశ్రమే 2024లో రూ.3,700 కోట్లు నష్టపోయిందని తెలుగు ఫిలిం ఇండస్ట్రీ యాంటీ పైరసీ టీమ్ హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసును చాలెంజింగ్‌గా తీసుకున్న సైబర్ క్రైం అధికారులు దర్యాప్తు చేసి పైరసీ ముఠాకు చెందిన ఐదుగురు కీలక నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి భారీ సంఖ్యలో పైరేటెడ్ సీడీలను స్వాధీనం చేసుకున్నారు. ముఠాలో కీలక వ్యక్తి, పట్నాకు చెందిన అశ్విని కుమార్, ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు 'ఐ బొమ్మ' అడ్మిన్ ఇమ్మడి రవికి సంబంధించి వివరాలు రాబట్టారు. అతడి కదలికలపై 3నెలలుగా నిఘా పెట్టారు. మిగతా 2లో..



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు హరీశ్ మోసం

- కొందరు స్వతంత్రులు అడిగితే ఎవరికైనా సపోర్ట్ ఇవ్వండన్నారు
- ఉప ఎన్నికలో అనేక కుట్రలు
- టైం వచ్చినప్పుడు బయటపెడతా
- రామన్న.. ట్విటర్ వదిలి వచ్చి ప్రజల్లోకి రావాలి: కవిత


2

# ఫ్యాన్సీ నంబర్ల ఫీజులు భారీగా పెంచిన ఆర్టీఏ

- కొత్త ధరలు లక్షన్నరకు పైనే..!

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

తెలంగాణలో ఫ్యాన్సీ నంబర్ల ఫీజులు భారీగా పెరిగాయి. కొత్త ధరలు లక్షన్నరకు పైగానే ఉన్నాయి. తెలంగాణ మోటారు వాహనాల నిబంధనలు-1989లోని రూల్ 81ను సవరిస్తూ ప్రభుత్వం జీ.ఓ నెం. 77ను శనివారం విడుదల చేసింది. ఈ సవరణలతో ఇకపై ఫ్యాన్సీ నంబర్లకు కేవలం మిగతా 2లో..





# పోలీస్‌స్టేషన్‌లో పేలుడు..

జమ్మూకశ్మీర్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

జమ్మూ కశ్మీర్ నౌగామ్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మిది మంది మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

**స్పందించిన కేంద్ర హోంమంత్రిత్వశాఖ..!**

నౌగామ్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన బ్లాస్ట్‌పై కేంద్ర హోంమంత్రిత్వశాఖ స్పందించింది. ఈ పేలుడు ఘటనలో తొమ్మిది ప్రాణాలో కోల్పోయారని.. 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (జమ్మూ కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ.. పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనం, చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలను నమ్మకూడదన్నారు. శుక్రవారం రాత్రి 11:20 గంటల ప్రాంతంలో నౌగామ్ పోలీస్ స్టేషన్ లోపల దురదృష్టకర ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించిందని ఆయన అన్నారు. టెర్రర్ మాడ్యూల్ దర్యాప్తు సమయంలో పేలుడు పదార్థాలు, రసాయనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లోని బహిరంగ ప్రదేశంలో సురక్షితంగా నిల్వ చేశారన్నారు. ప్రామాణిక దర్యాప్తు విధానంలో భాగంగా నమూనాలను సేకరిస్తున్న సమయంలో పేలుడు జరిగిందన్నారు. ఫోరెన్సిక్ టెస్ట్ కోసం నమూనాలను సేకరిస్తుండగా ఈ దుర్ఘటన జరిగిందన్నారు. హర్యానా ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు అస్థిరంగా, సున్నితంగా ఉన్నాయని.. ఈ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లోఖండే పేర్కొన్నారు. నమూనాలు సేకరిస్తున్న సమయంలో అకస్మాత్తుగా పేలుడు సంభవించినట్లుగా చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై దర్యాప్తు కొనసాగుతోందని.. పేలుడులో గాయపడ్డ వారికి వెంటనే వైద్య చికిత్స కోసం తరలించినట్లు చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతుందన్నారు. ఈ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం సంఘీభావం తెలుపుతుందన్నారు.

# అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

- సినీ నటుడు రానా దగ్గుబాటి వెలడి
- బెట్టింగ్ యాప్‌ల ప్రచారం కేసులో సిట్ విచారణ

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లః5 ప్రచారం చేసిన సులో ప్రత్యేక దర్యాప్తు బందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారుప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లః5 ప్రచారం సులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారుపకోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశా ప్రచారం చేశానట్లు రానా అధికారులః5 చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బందం విచారణ చేసిందని వెలః2డించారు. దీనిపై సీఐడీ అధికారులః5 పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లః5 ప్రముఖ సినీతార, సెలఃవ7బిటీపెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పురు యువకువాటికి బానిసలై ప్రాణాపోగొట్టుకున్నారంటూ పపోలీస్?స్టేషన్?లః సునమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా సుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటురానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు ల్క్ష్మిః, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితుగా ఉన్నారు. ఇప్పటి పురు సెలఃవ7బెటీసిట్ అధికారువిచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

# ఐ బొమ్మ నిర్వాహకుడు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

కొంత కాలంగా ఆయన కరీబియన్ దీవుల్లో ఉంటూ 'ఐ బొమ్మ' వెబ్ సైట్ నిర్వహిస్తున్నాడని తెలుసుకున్నారు. ఇటీవల ఆయన ఫ్రాన్స్ నుంచి కూకట్‌పల్లిలోని ఇంటికి వచ్చినట్లు గుర్తించారు. వెంటనే, దాడి చేసి అరెస్ట్ చేశారు. అనంతరం నాంపల్లి కోర్టుకు తరలించారు. అతడి నుంచి పోలీసులు కీలక సమాచారం సేకరించారు. అతడికి సహకరించిన, నెట్‌వర్క్‌లో ఉన్న మరికొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. త్వరలో మరికొన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. 'ఐ బొమ్మ'లో ఐ అంటే రవి ఇంటి పేరు ఇమ్మడి అని పోలీసులు గుర్తించారు. గడిచిన ఆరేళ్లుగా సదరు వెబ్‌సైట్‌లో పైరసీ చిత్రాలను అప్‌లోడ్ చేస్తున్నాడని, ఈ కాలంలో వేలాది సినిమాలను అప్‌లోడ్ చేశాడని దర్యాప్తులో భాగంగా గుర్తించారు. హైఎండ్ టెక్నాలజీని ఉపయోగించి సినిమా ప్రసారం చేసే సంస్థల సర్వర్లు హ్యాక్ చేసేవాడు. డీసీఐ పరికరాలు, హార్డ్ డిస్కులు, మెయిల్స్‌లో ఉన్న సినిమాను చోరీ చేస్తున్నాడు. ఇందు కోసం రవి హ్యాకర్లకు లక్షలు చెల్లిస్తున్నాడని పోలీసులు తాజాగా గుర్తించారు. 'మమ్మల్ని ఆపలేరు.. వెతకలేరు' అంటూ రవి గతంలో పోలీసులకు సవాల్ విసిరాడు. కానీ పోలీసులు వ్యూహాత్మకంగా అరెస్టు చేశారు.





# ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లండి

(మొదటి పేజీ తరువాయి)

ఉప ఎన్నికలో విజయం, రాష్ట్ర రాజకీయాలు, డీసీసీ అధ్యక్షుల నియామకం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై 45 నిమిషాల పాటు చర్చించారు. తర్వాత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. కేసీతో చర్చించిన అంశాలను ఖర్గేకు వివరించారు. కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీనే ప్రథమమని, ఆ స్ఫూర్తితో ముందుకెళ్లడం వల్లే జూబ్లీహిల్స్‌లో ఘన విజయం సాధ్యమైందని రేవంత్ బృందాన్ని అభినందించారు.

**డిపాజిట్ రాని కిషన్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం: పీసీసీ చీఫ్**

ఖర్గే నివాసం నుంచి బయటికి వచ్చిన తర్వాత భట్టి విక్రమార్క, నవీన్ యాదవ్‌తో కలిసి మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. "జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీతో యావత్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే ఉందనే సందేశాన్ని ఇచ్చింది. ఉప ఎన్నికల్లో విజయం మా రెండేళ్ల పాలనకు రెఫరెండం. ఇదే ఉత్సాహంతో జీహెచ్‌ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుంటాం. ఎంఐఎం మద్దతు, డబ్బులతో కాంగ్రెస్ గెలిచిందన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనం. బీజేపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కించలేని కిషన్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకుంటుంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై నిబద్ధతతోనే ఉన్నాం. బలహీన వర్గాలకు ఈ రిజర్వేషన్లు అందకుండా బీజేపీ అడ్డుకుంటోంది" అని మహేశ్‌గౌడ్ ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణలో మీ పేరు కూడా ఉంటుందని ప్రచారం జరుగుతోందని మీడియా ప్రస్తావించగా.. అలాంటి ప్రచారంలో వాస్తవం లేదని మహేశ్‌గౌడ్ చెప్పారు. తర్వాత నవీన్ యాదవ్ మాట్లాడారు. "నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా. కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు చెప్పడానికి ఢిల్లీ వచ్చాను. అగ్రనేతల ఆశీర్వాదం తీసుకున్నాను" అని చెప్పారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలపై తాను దాడి చేశానన్న కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమన్నారు.





# జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్‌కు హరీశ్ మోసం

- కొందరు స్వతంత్రులు అడిగితే ఎవరికైనా సపోర్ట్ ఇవ్వండన్నారు
- ఉప ఎన్నికలో అనేక కుట్రలు
- టైం వచ్చినప్పుడు బయటపెడతా
- జగదీశ్, ప్రశాంత్, నిరంజన్‌రెడ్డిలకు వందల కోట్లు ఎలా వచ్చాయి?
- రామన్న.. ట్విటర్ వదిలి వచ్చి ప్రజల్లోకి రావాలి: కవిత

మెదక్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

"జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ తరఫున ప్రచారం చేయాలని సుమారు 15 మంది ఇండిపెండెంట్లు నన్ను సంప్రదించారు. నాకు, జూబ్లీహిల్స్ ఎన్నికకు సంబంధం లేదని చెప్పాను. తర్వాత వాళ్లు హరీశ్ రావు దగ్గరకు వెళ్లారు. మేం ఏ పార్టీ అభ్యర్థికి మద్దతివ్వాలని హరీశ్‌ను అడిగారు. ఆయన కూడా అదే జవాబు చెప్పారట. మీ ఇష్టం.. ఎవరికైనా మద్దతు ఇచ్చుకోండి అన్నారట. నేను బీఆర్‌ఎస్‌లో లేను కాబట్టి ఉప ఎన్నికకు దూరంగా ఉన్నాను. కానీ, హరీశ్ రావు ఆ పార్టీలో ఉంటూ పార్టీని మోసం చేశారు" అని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆయన వ్యాఖ్యల అంతరార్థం.. ఆయన మద్దతు ఇవ్వడం లేదనేనని చెప్పారు. మోసం చేయడం, బీఆర్‌ఎస్ ఓడిపోగానే పార్టీ ఓటమికి తాను కారణం కాదని తప్పించుకోవడం హరీశ్ నైజమని దుయ్యబట్టారు. ఆయన గురించి గట్టిగా మాట్లాడితేనే తనను బయటకు పంపారని చెప్పారు. పైగా తండ్రి మరణించడం వల్లనే ఎన్నికల ప్రచారంలో హరీశ్ పాల్గొనలేదని, లేకపోతే, ఆయన ఈల వేస్తే విజయం వచ్చిపడేదని ఆయన భజనపరులు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇంటిదొంగను ఈశ్వరుడైనా పట్టలేడుకదా అని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలో అనేక కుట్రలు జరిగాయని, సమయం వచ్చినప్పుడు వాటిని బయటపెడతానని చెప్పారు. రెండు రోజులుగా మెదక్ జిల్లాలో జాగృతి జనం బాట నిర్వహించిన కవిత శనివారం చిన్న శంకరంపేటలో మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించిన మొట్టమెదటి అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. హవేలీ ఘనపూర్ మండలం ధూప్‌సింగ్, కూచన్‌పల్లిలో రైతులతో మాట్లాడారు. పోలంపల్లిలోని కేవల్ కిషన్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం మెదక్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రవ్యతిరేకత ఉన్నా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థిపై అంత భారీ మెజారిటీ రావడానికి కారణం బీఆర్‌ఎస్ నేతలు కేవలం సోషల్ మీడియాకు పరిమితం కావడమేనని అన్నారు. కేటీఆర్ ట్విటర్ వీడి బయటకొచ్చి ప్రజాక్షేత్రంలో పని చేయాలని సూచించారు. పార్టీకి తాము కృష్ణార్జునులమని బిల్డ్‌పలు ఇస్తూ ఒకరి జబ్బ ఒకరు చరుచుకుంటున్నారని, అంతే తప్ప క్షేత్రస్థాయిలో పని చేయడం లేదని కేటీఆర్, హరీశ్‌రావులను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఉపఎన్నికల ఫలితాల తర్వాత వేలాదిమంది బీఆర్‌ఎస్ శ్రేణులు తమను సంప్రదిస్తున్నారని, జాగృతిలో చేరి పని చేస్తామని ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారని, కానీ, క్యాడర్‌ను పెంపొందించుకునే ఉద్దేశంవారికి లేదని ఆరోపించారు. చిన్న చింతకుంటలో మాజీ మంత్రి గంగుల కమలాకర్‌కు 15 ఎకరాల భూమి ఉందని, కేసీఆర్‌కు ఈ విషయాలు ఏవీ తెలియవని అన్నారు. కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి పార్టీ ద్వారా సంపాదించుకున్నవారు ఎందరో ఉన్నారన్నారు. జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి.. వీళ్లకు ఇప్పుడు వందల కోట్లు ఎలా వచ్చాయని, వీళ్ల ఆస్తులు ఎన్ని పెరిగాయని ప్రశ్నించారు. ఇక తన ఆస్తుల వివరాలకొస్తే 2014కు పూర్వం ఉన్న ఆస్తిపాస్తులే ఇప్పుడున్నాయని, అయినా, ఈడీ, సీబీఐ 3 నెలలపాటు వేధించాయని తెలిపారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి గతంలో బీఆర్‌ఎస్ టికెట్ ఇవ్వలేదని, దాంతో, ఆమె కేసీఆర్‌పై దోసిళ్లతో దుమ్మెత్తి పోసి పార్టీని వీడిపోయిందని, అప్పట్లో హరీశ్ కూడా పార్టీ అభ్యర్థికి సపోర్ట్ చేయకపోవడంతో మరో పార్టీకి విజ యం సాధ్యమైందన్నారు. కేసీఆర్ దీక్ష విజయవంతమైన తర్వాత మళ్లీ ఆమె పార్టీలోకి వచ్చిందని చెప్పా రు. కేసీఆర్‌మీద దుమ్మెత్తి పోసిన పద్మా దేవేందర్‌రెడ్డికి హరీశ్ రావు ఎలా సపోర్ట్ చేస్తారని ప్రశ్నించారు.

# మృతుడి ఖాతా నుంచి 3 లక్షలు స్వాహా

- చోరీకి గురైన సెల్‌ఫోన్..
- ఫోన్‌పేతో నగదు ట్రాన్స్‌ఫర్
- మూడు నెలల తర్వాత గుర్తించిన కుటుంబసభ్యులు

సత్తుపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

చనిపోయిన వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి రూ.3 లక్షలు స్వాహా చేసిన ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తుపల్లి పట్టణ పరిధిలోని హనుమాన్‌నగర్‌కు చెందిన ఆలేటి ప్రసాద్(45) మూడునెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆ సమయంలోనే ప్రసాద్ ఫోన్ చోరీకి గురైంది. ఆ ఫోన్ నుంచి ఫోన్ పే యాప్ ద్వారా రూ.3లక్షలు పలు దఫాలుగా ట్రాన్స్‌ఫర్ జరిగింది. శుక్రవారం ప్రసాద్ కుటుంబ సభ్యులు బ్యాంక్‌కు వెళ్లి నగదు విత్‌డ్రా చేసేందుకు యత్నించగా అకౌంట్‌లో ఉన్న నగదు బదిలీ అయినట్టు బ్యాంకు సిబ్బంది తెలిపారు. వెంటనే కుటుంబసభ్యులు సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సత్తుపల్లి పట్టణంలోని మెయిన్‌రోడ్డులో గల ఓ ఆన్‌లైన్ సెంటర్ వారికి ఈ నెల 1న గుర్తుతెలియని వ్యక్తి రూ.48 వేలు ట్రాన్స్‌ఫర్ చేసి కమీషన్ రూపంలో నగదు తీసుకెళ్లినట్టు సీసీ కెమెరాలో నమోదైంది.

# ఎస్ఐబీ అదుపులో మావోయిస్టు కీలక నేత ఆజాద్?

హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 15:

మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమి టీ సభ్యుడు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న, సికాస నేత రమేశ్ పోలీసుల ఎదుట లొంగిపోయే క్రమంలోనే హైదరాబాద్ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి (ఎస్ఐబీ) అధికారులు ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పట్టుకున్నట్టు తెలిసింది. ఆజాద్ 30 ఏళ్ల క్రితం అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో చేరి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. ఇటీవల వరు స ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో పోలీసులకు లొంగిపోవాలని నిర్ణయించుకున్న ఆజాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్టు తెలిసింది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం కు చెందిన కొయ్యడ సమ్మయ్య-లక్ష్మి దంపతులకు నలుగురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు కాగా, రెండో కొడుకు సాంబయ్య మావోయిస్టు పార్టీలో చేరి అజ్ఞాతంలోకి వెళ్లిపోయా డు. గతంలో జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో ఆజాద్ మృతిచెందినట్టు పుకార్లు రాగా, కుటుంబసభ్యులు తీవ్రంగా కలతచెందారు. ఆజాద్ లొంగిపోయాడని పత్రికల్లో రావడంతో కుటుంబసభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరుకుంటున్నారు. ఆజాద్ పై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్టు తెలిసింది. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేటకు చెందిన మరో మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్ పోలీసుల ఎదుట లొంగిపోతున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నది. ఈ విషయపై పోలీసులు అధికారికంగా ధ్రువీకరించలేదు. ప్రస్తుతం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల బాధ్యుడిగా పని చేసి, ఏవోబీలో పని చేస్తున్నట్టు సమాచారం. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడం, ఈ పరిణామంలో కేంద్ర కమిటీ సభ్యులు లొంగిపోవడంతో ఆజాద్, రాజిరెడ్డి లొంగిపోనున్నట్టు మండలంలో చర్చ జరుగుతున్నది.

# ఫ్యాన్సీ నంబర్ల ఫీజులు భారీగా పెంచిన ఆర్టీఏ..

(మొదటి పేజీ తరువాయి)

ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి. అలాగే, ఒకే నంబర్‌కు ఇద్దరు లేదా అంతకంటే ఎకువ దరఖాస్తు చేసుకుంటే వేలం ద్వారానే నంబర్‌ను కేటాయించనున్నట్లు జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు. దీంతో 9999 ఫ్యాన్సీ నంబర్ గతంలో రూ.50 వేలు ఉండగా.. ఇప్పుడు రూ.లక్షన్నరకు పెరిగింది. కొత్త ఆన్‌లైన్ విధానంతో వాహనదారులు రవాణా శాఖ పోర్టల్ (www.transport.telangana.gov.in)లో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల మధ్య మాత్రమే దరఖాస్తు చేయాలి. ఈ ఫీజుల పెంపుతో రవాణా శాఖ ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం (2023-2024)లో హైదరాబాద్‌లోని ఐదు ఆర్టీఏలు ఫ్యాన్సీ నంబర్ల ద్వారా రికార్డు స్థాయిలో 124.2 కోట్ల ఆదాయాన్ని సమకూర్చాయి. తాజా సవరణలతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది. కొత్త నిబంధనలపై ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు లేదా సలహాలు ఉంటే, వాటిని 30 రోజుల్లోపు రవాణా శాఖ కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి పంపవచ్చని జీఓలో పేరొన్నారు.

# 141 స్థానాల్లో పోటీచేసి 25 సీట్లే గెలిచిన లాలూ పార్టీ

**సీమాంచల్,నవంబర్14(నేటి ఫోకస్ న్యూస్):**
బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ–తేజస్విలను దురదృష్టమే వెంటాడింది. విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ–తేజస్విలను



షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతకంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి.ఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధికంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి ? అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీచేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42 ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడంతో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది. బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ కూటమి 202 సీట్లు సాధించింది. ఇది నాలుగింట మూడు వంతుల మెజారిటీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 200 మార్కును దాటడం ఇది రెండోసారి. 2010 ఎన్నికల్లో ఏకంగా 206 సీట్లను సాధించిన రికార్డు దానికి ఉంది.
ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాలను, బహుజన్ సమాజ్ పార్టీ ఒక స్థానాన్ని గెల్చుకున్నాయి. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించారు. ఎన్నికల్లో ప్రారంభం నుంచి తమకు అన్యాయమే జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వెల్లడించారు.
బిహార్ ఎన్నికల ఫలితాలు ఇలా ఎందుకొచ్చాయో తెలుసుకునేందుకు లోతుగా అధ్యయనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. దీని వెనుక దాగిన అసలు కారణాలను తెలుసుకొని తీరుతామన్నారు.బిహార్ ఎన్నికల ఫలితాలు అనేవి పట్టపగలు జరిగిన దోపిడీ లాంటివని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఆరోపించారు. కొందరు దొంగలు దాక్కొని దొంగతనానికి పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, ఎన్నికల సంఘం కలిసి పెద్ద ఎత్తున ఓట్ల దొంగతనానికి పాల్పడి బిహార్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశారు” అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఆరోపించారు.

## బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం..

### పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి సహా ముగ్గురు సస్పెండ్

**పాట్నా, నవంబర్15(నేటి ఫోకస్ న్యూస్):**
బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. బిహార్ ఎన్నికల సమయంలో.. బీజేపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్‌కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్‌కే సింగ్‌తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌లపై వేటు పడింది.ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్ .. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్‌కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్‌ను.. హత్య నిందితులు అంటూ ఆర్‌కే సింగ్ అభివర్ణించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను ఆయన నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. జేడీయూకు చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అనంత్ సింగ్‌ను టార్గెట్ చేస్తూ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్‌కే సింగ్ తీవ్ర విమర్శలు చేసిన.. సామ్రాట్ చౌదరి, ఆర్‌కే సింగ్ కూడా తమ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో విజయం సాధించారు.బిహార్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్‌కే సింగ్.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2013లో బీజేపీలో చేరిన ఆర్‌కే సింగ్.. 2014, 2019లో ఆరా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2014 నరేంద్ర మోదీ కేబినెట్‌లో.. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బీజేపీ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం కేవలం తాత్కాలిక ప్రక్రియ మాత్రమేనని.. త్వరలోనే ఈ ముగ్గురినీ పార్టీ నుంచి బహిష్కరించనున్నట్లు బిహార్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

## పౌరులకు బలమైన ఈసీ అవసరం

### బీహార్ ఎన్నికలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై, నవంబర్15(నేటి ఫోకస్ న్యూస్):**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా 202 సీట్లతో ఎన్డీఏ ఘన విజయాన్ని దక్కించుకోగా.. మహాగట్‌బంధన్ ఘోర పరాభవం పాలైంది. ఈ నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తన ప్రత్యేక విశ్లేషణను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ప్రకటనలో ఆయన విజయం సాధించిన నితీష్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూనే.. ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా కష్టపడిన తేజస్వీ యాదవ్‌పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు భారత ఎన్నికల సంఘం పని తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ విషయం కాస్తా జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. “బీహార్ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన సీనియర్ నాయకులు నితీష్ కుమార్ గారికి నా అభినందనలు. బీహార్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. అదే విధంగా అలసిపోకుండా ప్రచారం చేసిన యువ నాయకులు తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను” అని స్టాలిన్ మొదట పేర్కొన్నారు. ఆ తర్వాత ఫలితాలు ఈసీఐ దుశ్చర్యలను కడిగిపారేయవని చెప్పారు. ఈసీఐ ప్రతిష్ట ప్రస్తుతం పాతాళానికి చేరిందని చెప్పారు. ఈ దేశ పౌరులు ఒక బలమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఓడిపోయిన వారిలో కూడా విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీహార్ ఎన్నికల ఫలితాల ద్వారా అందరూ నేర్చుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన పాఠాలు ఉన్నాయని చెప్పిన సీఎం స్టాలిన్.. వాటిని విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు నాలుగు ప్రధాన అంశాలను ప్రతిబింబిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో ఒకటి సంక్షేమ పథకాల అమలని, రెండోది సామాజిక, సైద్ధాంతిక కూటములని తెలిపారు.

## అతి తక్కువ మెజారిటీతో గెలిచిన పలువురు

### బిహార్ ఎన్నికల్లో కీల పరిణామం

**సీమాంచల్,నవంబర్14(నేటి ఫోకస్ న్యూస్):**
ఎన్నికల్లో గెలిచి.. అధికారాన్ని చేపట్టాలి అంటే చాలా కష్టపడాలి. కొన్నిసార్లు సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అన్నీ మనవైపే ఉన్నా.. విజయం మాత్రం ప్రత్యర్థి వశమైన సంఘటనలు ఎన్నో ఉంటాయి. ఒకసారి విజయం సాధిస్తే.. 5 ఏళ్ల పాటు ఆ కుర్చీలో కూర్చునే అవకాశం ఉంటుంది. అయితే ప్రతీ ఎన్నికలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలై విజయానికి దూరమైన వారు చాలా మందే ఉంటారు. ఇక వారిపై గెలిచిన వారు మాత్రం ఊపిరి పీల్చుకుంటారు. స్వల్ప ఓట్లతో గెలిచినవారు అది తమ లక్ అనుకుంటే.. ఓడిన వారు మాత్రం.. తమ తలరాత అనుకుంటూ ముందుకు సాగుతారు. అయితే ప్రస్తుతం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి సంఘటనలే పలు నియోజకవర్గాల్లో కనిపించాయి. ఈ బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కొన్ని చోట్ల.. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి.. తుది ఓటు లెక్క పూర్తయ్యే వరకు కొన్ని నియోజకవర్గాల్లో నువ్వా–నేనా అనే రేంజ్‌లో అభ్యర్థులకు ఓట్లు రావడం గమనార్హం. చివరికి స్వల్ప తేడాతోనే గెలిచిన వారు చాలా మంది ఉన్నారు. సందేశ్ నియోజకవర్గంలో ఆర్జేడీ అభ్యర్థి దీపు సింగ్‌పై జేడీయూ అభ్యర్థి రాధా చరణ్ సా.. కేవలం 27 ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. విజేతకు 80,598 ఓట్లు రాగా.. ఓడిపోయిన అభ్యర్థి 80,571 ఓట్లు సాధించారు. ఇక రామ్‌గఢ్ సీటులో బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై బీఎస్పీ అభ్యర్థి సతీష్ కుమార్ సింగ్ యాదవ్.. కేవలం 30 ఓట్లతో విజయం సాధించి శాసనసభలో అడుగుపెట్టనున్నారు. అయితే బిహార్ ఎన్నికల్లో బీఎస్పీకి ఏకైక విజయాన్ని అందించిన సీటు ఇదే కావడం గమనార్హం. ఇక అగియాన్ స్థానంలో సీపీఐఎంఎల్ అభ్యర్థి శివ్ ప్రకాష్ రంజన్‌పై బీజేపీ అభ్యర్థి మహేష్ పాశ్వాన్ 95 ఓట్లతో గెలిచారు. ఢాకా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్‌పై.. ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ 178 ఓట్లతో విజయం సాధించారు. ఇక ఫోర్బ్స్‌గంజ్ సీటులో.. బీజేపీ అభ్యర్థి విద్యా సాగర్ కేశరిపై కాంగ్రెస్ నేత మనోజ్ బిశ్వాస్ 221 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.బిహార్‌లో ఏకపక్షంగా ఎన్డీఏ కూటమి రికార్డు స్థాయిలో 200కు పైగా స్థానాలు గెలుచుకుని అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. మొత్తం 243 స్థానాల్లో 203 స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించగా.. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కేవలం 35 స్థానాలకే పరిమితమై దారుణమైన పరాజయాన్ని చవిచూసింది. ఇక ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీ ఎక్కడా ప్రభావం చూపలేకపోయింది. మరోవైపు.. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం).. సీమాంచల్ ప్రాంతంలో కొంతవరకు తమ ఉనికిని చాటుకుని 5 సీట్లతో.. ప్రాంతీయంగా ఓట్లను చీల్చగలిగింది.

## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

### అనుకోకుండా జరిగిన ప్రమాదమే

### జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి

### ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ

**శ్రీనగర్,నవంబర్15(నేటి ఫోకస్ న్యూస్):**
శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. “ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది” అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్–ఎ–మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్? మాడ్యూల్?పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్? శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్? స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్? 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్? పోలీస్ చీఫ్? నళిన్ ప్రభాత్? మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్?లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్?కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్మూకశ్మీర్? పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు.

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్,నవంబర్14(నేటి ఫోకస్ న్యూస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్? యాదవ్?కు రాహుల్? గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

### సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి

### బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ

**హైదరాబాద్,నవంబర్14(నేటి ఫోకస్ న్యూస్):**
హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదే

### మంత్రులతో మంత్రి నారా లోకేష్

**అమరావతి, నవంబర్14(నేటి ఫోకస్ న్యూస్):**
టీడీపీలో నెలకొన్న వివాదాలకు అంతుదరి లేకుండా పోయిందన్నది వాస్తవం. ఎమ్మెల్యేలను కట్టడి చేసే బాధ్యతను మంత్రులకు, ఇంచార్జ్ మంత్రులకు చంద్రబాబు అప్పగించారు. అయితే.. ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. వాస్తవానికి ఇంచార్జ్ మంత్రుల మాటను కూడా ఎమ్మెల్యేలు పెద్దగా లక్ష్యం చేయడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఇంచార్జ్ మంత్రులు వస్తున్నారంటేనే ఎమ్మెల్యేలు వారికి అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ నియోజకవర్గంలోనే ఉన్నా.. ఆరోగ్య కారణాలు చూపించి సమావేశానికి డుమ్మా కొడుతున్నారు. ఇలా.. ఇంచార్జ్ మంత్రుల మాట కూడా.. నాయకులు వినిపించుకోవడం లేదు. ఈ విషయాన్ని సదరు మంత్రులు ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికితీసుకువెళ్లారు. “మేం ప్రయత్నం చేస్తున్నాం. కానీ, వారు మాట వినడం లేదు.“ అని తేల్చి చెప్పారు. దీనికి నారా లోకేష్ తనదైన శైలిలో మంత్రం వేశారు. ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆయన కూడా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఎవరైతే.. ఎమ్మెల్యేలు మాట వినడం లేదో వారి వివరాలను రహస్యంగా తన డ్యాష్ బోర్డుకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. వారి విషయాన్ని తాను చూసుకుంటానన్నారు. అంతేకాదు.. ఏయే విషయాల్లో ఎమ్మెల్యేలు వినిపించుకోవడం లేదు? ఎక్కడ దారి తప్పుతున్నారన్న విషయాన్ని స్పష్టంగా పాయింట్ల వారీగా చెప్పాలని సూచించారు. వాటికి సంబంధించి ఆధారాలను కూడా మంత్రులు ప్రొవైడ్ చేయాలని తెలిపారు. అంతేకాదు.. మంత్రులు పర్యవేక్షిస్తున్న తీరును కూడా తనకు వివరించాలని సూచించారు. “మీరు ఏర్పాటు చేసే సమావేశానికి సంబంధించిన అజెండా.. ఎవరెవరిని ఆహ్వానించారు? ఎవరు రావడం లేదు. ఎందుకు రాలేదు.. వంటి వివరాలను స్పష్టంగా పేర్కొనాలి.“ అని తేల్చి చెప్పారు. దీంతో మంత్రులకు కొంత ఊపిరి పీల్చుకున్నట్టు అయింది. ఇప్పటి వరకు సూత్రం లేని గాలిపటంగా ఉన్న వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఈ ఫార్ములా ఉప యోగ పడుతుందని భావిస్తున్నారు. మరి ఎమ్మెల్యేలు ఇకనైనా దారిలోకి వస్తారో లేదో చూడాలి.

## పారిశ్రామిక ప్రతినిధులతో సిఎం చంద్రబాబు బిజీ

**విశాఖపట్టణం,నవంబర్14(నేటి ఫోకస్ న్యూస్):**
విశాఖపట్టణంలో రేపు, ఎల్లుండి జరగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక వేదికగా మారనుంది. సీఐఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ముందుగా, ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ప్రముఖ కంపెనీల చైర్మన్లు, సీఈఓలు, విదేశీ రాయబారులతో భేటీ కానున్నారు. సాయంత్రం వివిధ కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో జరుగుతుంది. విశాఖ ఆర్థిక ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఈ సదస్సు ఊతమిస్తుంది.ఉదయం 10 గంటలకు నోవోటెల్ హోటల్‌లో ఇండియా–యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తారు. “పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్: ఇండియా–యూరప్ కోఆపరేషన్ ఫర్ సస్టైనబుల్ గ్రోత్” అనే అంశంపై ఈ చర్చలు రాష్ట్రంలో పర్యావరణ హిత పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో భేటీలు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను పెంచే అవకాశం కల్పిస్తాయి. సీఎం చంద్రబాబు ఎస్పీపీ పంప్స్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్ వంటి ప్రముఖులతో సమావేశమవుతారు. ఈ భేటీలు రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిన్యూవబుల్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేస్తాయి. సాయంత్రం ‘వైజాగ్ ఎకనమిక్ రీజియన్’ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని, విశాఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలను వివరిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది.సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో చంద్రబాబు హాజరై, రాష్ట్ర పారిశ్రామిక విధానాలను ప్రముఖులతో చర్చిస్తారు. ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖలో జరిగే ఈ కార్యక్రమాలు రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో కొత్త అధ్యాయాన్ని తెరుస్తాయి.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

### పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్

### సీపీ సజ్జనార్? ఫేస్?బుక్? ఖాతా హ్యాక్

**హైదరాబాద్,నవంబర్14(నేటి ఫోకస్ న్యూస్):**
తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్? చేశారు. ఆర్డర్? కాపీలు డౌన్?లోడ్? చేస్తుండగా ఆన్?లైన్? బెట్టింగ్? సైట్? తెరచుకుంది. వెబ్?సైట్? హ్యాకింగ్?పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు? ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్? ఫైల్స్?కు బదులుగా బీడీజీ స్లాట్? బెట్టింగ్? సైట్? వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్?సైట్? హ్యాక్?పై సైబర్?క్రైమ్? పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్?బుక్? ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్? సీపీ సజ్జనార్? తెలిపారు.